**<u>సౌదీ అరేబియా కు ప్రధాన మంత్రి అధికార పర్యటన (ఏప్రిల్ 02-03, 2016)</u>**

మార్చ్ 22, 2016

కింగ్ సల్మాన్ బిన్ అబ్దులజీజ్ అల్-సుద్ ఆహ్వానం మేరకు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది ఏప్రిల్ 02-03, 2016 లలో కింగ్డమ్ ఆఫ్ సౌదీ అరేబియా కు అధికార పర్యటన పై వెళ్లనున్నారు.

2010 లో అప్పటి ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ రియాద్ కు చేసిన పర్యటన తరువాత భారత్ నుండి సౌదీ అరేబియా కు జరుగుతున్న ఉన్నత స్థాయి పర్యటన ఇది.

ఈ పర్యటనలో, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది కింగ్ సల్మాన్ బిన్ అబ్దులజీజ్ అల్-సుద్ తో ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు పరస్పర ఆసక్తి కలిగిన బహుముఖ అంశాలపై చర్చలు జరుపుతారు.

భారత్ మరియు సౌదీ అరేబియా ల మధ్య దగ్గరి ఇరు ప్రజల సంబంధాల పై ఆధారపడిన స్నేహపూర్వక సంబంధాలు వున్నాయి. రెండు దేశాల మధ్య 2010 లో ఏర్పడిన 'వ్యూహాత్మక భాగస్వామ్యము', రియాద్ డిక్లరేషన్ ద్వారా రాజనైతిక, ఆర్థిక, భద్రత మరియు రక్షణ రంగాలలో పటిష్టమైన సహకారాన్ని సూచించింది. ఇటివలి సంవత్సరాలలో, పరస్పర లాభదాయకమైన ముఖ్యమైన రంగాలలో ద్వైపాక్షిక సహకారం కీలక పురోగతిని సాధించింది.

2014-15 లో US$ 39 బిలియన్ల ద్వైపాక్షిక వాణిజ్యంతో, సౌదీ అరేబియా మనకు నాలుగవ అతి పెద్ద ద్వైపాక్షిక వాణిజ్య భాగస్వామిగా నిలిచింది. సౌదీ అరేబియా భారత్ కు అతి పెద్ద ముడి చమురు సరఫరాదారు మరియు మన మొత్తం దిగుమతులలో 20 శాతం వారు సరఫరా చేస్తున్నారు.

భారత నాగరికుల సముదాయం సౌదీ అరేబియా లో అతి పెద్ద ప్రవాసియుల సముదాయం మరియు వారు ఆ దేశ ప్రగతికి మరియు అభివృద్ధికి చేస్తున్న సేవలు, అక్కడ చక్కగా గుర్తించబడుతున్నాయి. ప్రస్తుతం సౌదీ అరేబియా లో 2.96 మిలియన్లకు పైగా భారత నాగరికులు పని చేస్తున్నారు.

న్యూ ఢిల్లీ
మార్చ్ 22, 2016